నమస్తే తెలంగాణ
హైదరాబాద్, సోమవారం, 21 అక్టోబర్ 2024
MONDAY, OCTOBER 21, 2024

యాదగిరిగుట్టలో భక్తుల సందడి

ఆలయ క్యూలైన్‌లో భక్తులు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 20 : యాదగిరిగుట్ట పంచనారసింహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి నెలకొన్నది. ఆదివారం సెలవు కావడంతో స్వయంభూ నారసింహ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. మాఢవీధులు, క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లు, తిరు మాఢవీధులు, గర్భాలయ ముఖ మండపంలోని క్యూలైన్లు భక్తులతో సందడిగా మారాయి. స్వామివారి ధర్మ దర్శనానికి 2గంటలు, వీఐపీ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు తెలిపారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవను నిర్వహించారు. తిరువారాధన నిర్వహించి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. స్వామి, అమ్మవార్లకు ఉదయం సుదర్శన నారసింహ హోమంలో భాగంగా సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ హోమం జరిపారు. ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరు కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిపారు. కల్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం వెండి మొక్కు జోడు సేవ, దర్బార్ సేవలో భక్తులు పాల్గొని తరించారు. స్వామి, అమ్మవార్ల తులసీ సహస్రనామార్చన, కుంకుమార్చన ఘనంగా జరిగింది. పాతగుట్ట ఆలయంలో ఆర్జిత పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా సాగాయి. స్వామివారి ఖజానాకు రూ.43,81,003 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

పోచంపల్లి బ్యాంకుకు రెండు జాతీయ అవార్డులు

అవార్డులు అందుకుంటున్న బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, సీఈఓ, పాలకవర్గ సభ్యులు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 20 : మండలంలోని పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు రెండు జాతీయ అవార్డులు వచ్చాయి. లక్నోలో శనివారం రాత్రి జరిగిన జాతీయ కో ఆపరేటివ్ బ్యాంకుల సమ్మేళనంలో నిర్వాహకులు పోచంపల్లి బ్యాంకుకు బెస్ట్ క్రెడిట్ ఇన్నియేటివ్, బెస్ట్ ఎన్‌పీఏ (మొండి బకాయిలు లేని) మేనేజ్‌మెంట్ అవార్డులను బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, సీఈఓ సీత శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15సంవత్సరాలుగా పోచంపల్లి బ్యాంకుకు వరుసగా వివిధ విభాగాల్లో జాతీయ అవార్డులు రావడం సంతోషకరమన్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా టెక్నాలజీ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. పది బ్రాంచీల ద్వారా సుమారు లక్ష మంది ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు అందజేస్తున్నామని, అతి త్వరలో తుర్కయాంజాల్, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి, ఆమనగల్లులో బ్రాంచీలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. మరో నాలుగు కొత్త బ్రాంచీలు నెలకొల్పుటకు ఆర్బీఐకి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. గత నెల 30నాటికి బ్యాంకు వ్యాపారం రూ.360 కోట్లకు చేరిందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలె హరిశంకర్, రమేశ్, వేణు, కావ్య, భార్గవి, ఎల్ల స్వామి, భాస్కర్, నర్సింహ, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

జడల అశోక్‌కు మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి నివాళి



అశోక్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, అక్టోబర్ 20 : జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్ సోదరుడు అశోక్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం నిర్వహించిన అశోక్ సంతాప సభలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు ఎన్నబోయిన ఆంజనేయులు, ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

'ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హామీని నెరవేర్చాలి'

సమావేశంలో మాట్లాడుతున్న రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు

ఆలేరు టౌన్, అక్టోబర్ 20 : నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే వంద రోజుల్లో ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తామని చెప్పిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీని నెరవేర్చాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఆలేరులోని వైఎస్ఎన్ గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10నెలలు గడుస్తున్నా రెవెన్యూ డివిజన్ ప్రకటన లేదని, అండర్ పాస్ పూర్తి చేయలేదని అన్నారు. రెవెన్యూ డివిజన్ ప్రకటన చేసి అండర్ పాస్ పనులు ప్రారంభించకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై కాలయాపన చేయడం స్థానిక ఎమ్మెల్యే ఐలయ్యకు తగదన్నారు. సమావేశంలో సమితి కో కన్వీనర్ రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేశ్, మోరిగాడి శేఖర్, ఎండీ సలీం, రవి, ఉప్పలయ్య, అడివయ్య, రవి, సమరసింహారెడ్డి, కుమార్, అశోక్, సత్యం పాల్గొన్నారు.

రైతు భరోసాపై మంత్రి వ్యాఖ్యలు సరికావు

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి

అమరవీరుల స్మారక భవనాన్ని ప్రారంభిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, మేక అశోక్‌రెడ్డి

రామన్నపేట, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పుడు అందించలేమని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యాఖ్యానించడం సరికాదని, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రైతు భరోసా అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో నిర్మించిన అమరవీరుల స్మారక భవనాన్ని ఆదివారం వారు ప్రారంభించారు. అనంతరం సీపీఎం గ్రామ శాఖ 21వ మహాసభలో వారు మాట్లాడారు. ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందని నమ్మి రైతులు అప్పులు తెచ్చి పంటలు సాగుచేసి ఇబ్బంది పడుతున్నారన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు సన్నాలకే బోనస్ ఇస్తామని మాట మార్చడం సరికాదని పేర్కొన్నారు. జీవితాంతం ప్రజల కోసం పనిచేసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మేకల కృష్ణ, జంపాల అండాలు, తొలుపునూరి శ్రీనివాస్, జితేందర్, ముత్యాలు, చంద్రశేఖర్, భిక్షం, రమేశ్, ఉమాపతి పాల్గొన్నారు.

వలిగొండలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

ఆత్మకూరు(ఎం) : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లిలో బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

రైతు భరోసా ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొడుతాం

- మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్
- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు

భూదాన్ పోచంపల్లిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 20 : ఎన్నికల వాగ్దానం మేరకు రైతుభరోసా ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు తరిమి కొడుతారని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎకరానికి రూ.15వేల రైతుభరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలోని మోత్కూరు – భువనగిరి ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. చేతగాని ప్రభుత్వం గద్దె దిగి పోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసి రైతు భరోసా ఇవ్వాలని, లేకుంటే ప్రజలంతా తిరుగబడి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య, యాస కవిత, పుట్ట నర్సిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : రైతుబంధు నిధులు ఇవ్వాలని యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య రైతులకు దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డిపై పది నెలలకే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. రైతుబంధు ఇచ్చే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, నాయకులు మహేందర్, నరహరి, నర్సింహ, రాజు, అజ్జు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేశంగౌడ్, గంగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వానకాలంలో ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మాజీ ఎంపీపీ కాసగళ్ల అనసూయ, కౌన్సిలర్ బేతి రాములు, నాయకులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కిష్టయ్య, ఉప్పలయ్య, వెంకటేశ్, నాగరాజు, సంపత్, ప్రశాంత్, భాను, ఫయాజ్, రామన్న, మహేందర్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

రాజాపేట : వానకాలం రైతు భరోసాకు ఎగనామం పెట్టడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని చౌరస్తాలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నాయకులు, రైతులను పోలీసులు అరెస్ట్ చేసి బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ నాయకులు పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బీకూనాయక్, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, నాయకులు కర్ణాకర్, ఆంజనేయులు, బిచ్చునాయక్, సురేశ్, పాండు, హరినాయక్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, నాయకులు భూమండ్ల సుధీర్, బొట్ల మహేశ్, జంగారెడ్డి, బురాన్, నర్సింహ, నర్సింగ్ యాదవ్, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్, భాస్కర్, కృష్ణ, పాండు, మధు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో రైతులు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఎకరానికి .15వేలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గూదె బాలనర్సింహ, ఆంజనేయులు, సత్యనారాయణ, శ్రీధర్, మల్లారెడ్డి, ఉపేందర్, రాంరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, పాపిరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

వలిగొండ : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల – భువనగిరి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎకరానికి రూ.15వేలు ఇస్తామని చెప్పి పంట కాలం పూర్తి కావస్తున్నా రైతు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, నాయకులు డేగల పాండరి, పల్సం రమేశ్, సత్యనారాయణ, అఫ్రోజ్, మల్లారెడ్డి, జనార్దన్‌రెడ్డి, వెంకటేశం, స్వామి, రాములు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని నేతాజీ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. రూ.15వేల రైతు భరోసా, రుణమాఫీ, వరికి బోనస్ ఇవ్వకుండా రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాల సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయకుమార్, చక్రపాణి, అజ్జు, నాయకులు పాక వెంకటేశ్ యాదవ్, శ్రీశైలం, శేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మాధవరెడ్డి, మల్లేశ్ గౌడ్, కిరణ్, శ్రవణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం 65వ జాతీయ రహదారిపై బైఠాయించారు. వానకాలం రైతు భోరసాను ఎగ్గొట్టి రైతుల నోట్లో సీఎం రేవంత్‌రెడ్డి మట్టి కొడుతున్నారన్నారు. కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగులుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, మల్లేశంగౌడ్, బాలరాజు, వెంకటేశం యాదవ్, వెంకట్‌రెడ్డి, పరమేశ్, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతు భరోసా ఇస్తామని, రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పటి వరకు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, నాయకులు శంకర్‌రెడ్డి, ఏలేందర్, సత్తయ్య, నర్సిరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా కింద ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు కుంటిసాకులు చెబుతూ పెట్టుబడి సాయం ఎగ్గొడుతున్నారని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, జంగ శ్రీను, నాయకులు యాకుబ్‌రెడ్డి, సోంమల్లు, నాగయ్య, బయ్యాని పిచ్చయ్య, అనిల్‌కుమార్, రాజిరెడ్డి, గోవర్ధన్, భిక్షం, విద్యాసాగర్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచిపోయిందన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, నాయకులు ఎన్నబోయిన ఆంజనేయులు, కొలుపుల అమరేందర్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు

యాదగిరిగుట్ట : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపేటలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరులో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మోటకొండూర్ : నిరసన తెలుపుతున్న నాయకులు

బొమ్మలరామారం : రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

అడ్డగూడూరులో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు రూరల్ : మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

ఆలేరు రూరల్, అక్టోబర్ 20 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని కొలనుపాక, ఆలేరు మార్కెట్ యార్డులో పీఏసీఎస్, ఏఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్యారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్‌గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ మదార్‌గౌడ్, ఏఓ శ్రీనివాస్, మార్కెట్, పీఏసీఎస్ డైరెక్టర్లు ఆరె మల్లేశ్‌గౌడ్, బీసు కృష్ణంరాజు, చిలుకు కిష్టయ్య, సిలివేరు బాలరాజు, మార్కెట్ సెక్రటరీ పద్మజా, ఏఈఓలు నాగార్జున, శివకుమార్ పాల్గొన్నారు.

గౌరాయిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

యాదగిరిగుట్ట : మండలంలోని గౌరాయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యారెడ్డి, వైస్ చైర్మన్ మదార్‌గౌడ్ పాల్గొన్నారు.

పరిశ్రమలతోనే పల్లెల అభివృద్ధి : ఎమ్మెల్యే సామేల్



డి.రేపాకలో ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, అక్టోబర్ 20 : పరిశ్రమల ఏర్పాటుతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని డి.రేపాక గ్రామ శివారులో 165 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంజలి కంపెనీ ఏర్పాటుకు 60 ఎకరాల భూమి అవసరం కానుందన్నారు. ఇక్కడ 185 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని రెవెన్యూ అధికారులు తెలుపడంతో సర్వే చేసి 60 ఎకరాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలను ఏర్పాటు చేస్తే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అడ్డగూడూరు మండలంలో ఐటీఐ కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పోలెబోయిన లింగయ్యయాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి, నాయకులు ఇటికాల చిరంజీవి, నిమ్మన గోటి జోజి, బొమ్మగాని లక్ష్మయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

అనాజిపురం చెరువులోకి గోదావరి జలాలు తేవాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండగమడుగు నర్సింహ

భువనగిరి అర్బన్, అక్టోబర్ 20 : అనాజిపురం చెరువులోకి గోదావరి జలాలు తెచ్చి ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు సాగు, తాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అనాజిపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనాజిపురం పరిధిలోని గ్రామాలకు సాగునీరు లేక ఎడారిగా మారుతుందన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని బునాదిగాని కాల్వ కోసం పోరాడి సాధించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి ఈ ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని కోరారు. నీటి సాధన కోసం రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, నాయకులు వెంకటేశ్, శ్రీనివాస్, యాదగిరి, కృష్ణ, షాబుద్దీన్, బాలయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామంలో కోరుకొప్పుల సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి ఆదివారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఉప్పలయ్య, పాపయ్య, సత్యనారాయణ, గణేశ్, స్వామి, డైరెక్టర్ నిర్మల, సీఈఓ కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

ఆవుల పద్మ (ఫైల్)

రామన్నపేట, అక్టోబర్ 20 : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో విద్యుదాఘాతంతో ఓ మహిళ మృతిచెందింది. ఎస్ఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆవుల పద్మ (56) రోజు మాదిరిగా ఆదివారం తన వ్యవసాయ బావి వద్దకు బయల్దేరింది. దారిలో మరో వ్యవసాయ బావి వద్ద శనివారం రాత్రి విద్యుత్ లైన్‌పై పిడుగు పడటంతో తీగలు తెగి కిందపడ్డాయి. ఆ తీగలను చూసుకోకుండా వాటిపై కాలు పెట్టడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతురాలి కుమారుడు ఆవుల లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి : ఏఎస్‌డబ్ల్యూఓ

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ తారాబాయి, వార్డెన్ భిక్షం

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 20 : హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం పెట్టాలని ఏఎస్‌డబ్ల్యూఓ తారాబాయి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఆమె వెంట వసతి గృహం అధికారి రెమిడాల భిక్షం ఉన్నారు.

ఎన్‌పీఆర్‌డీ మహాసభలను విజయవంతం చేయాలి

మోత్కూరు, అక్టోబర్ 20 : హైదరాబాద్‌లో ఈ నెల 25, 26 తేదీల్లో జరుగనున్న జాతీయ వికలాంగుల హక్కుల వేదిక (ఎన్‌పీఆర్‌డీ) నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో మహాసభల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.

సమావేశంలో వికలాంగుల హక్కుల వేదిక నాయకులు గడ్డం యాదగిరి, బోడ యాకయ్య, ఎర్రవెల్లి నాగేశ్వర్, చేతరాశి వెంకన్న, చంద్రయ్య, వెంకన్న, సత్తయ్య, యాదగిరి పాల్గొన్నారు.